# రెటినోపతి అఫ్ ప్రీమెచూరిటీ (ఆర్ ఓ పి)



**దృష్టి అనేది ప్రతి బిడ్డ యొక్క సహజ జన్మ హక్కు**

USAID
FROM THE AMERICAN PEOPLE

ARAVIND
*in service for sight*

## పరిచయం

రెటినోపతి ఆఫ్ ప్రీమెచురిటీ (ROP) అనేది ప్రీమెచ్యూర్ శిశువు కంటిలో రక్తనాళాలు అసాధారణ ఎదుగుదల కారణంగా సంభవిస్తుంది. అభివృద్ధి సమయంలో రెటీనా యొక్క మధ్య భాగం నుంచి రక్తనాళాలు వృద్ధి చెందుతాయి. ఈ ప్రక్రియ సాధారణ ప్రసవనానికి కొన్ని వారాల ముందు పూర్తవుతుంది. అయితే నెలలు నిండని శిశువులలో ఇది అసంపూర్ణంగా ఉంటుంది. రక్తనాళాలు సాధారణంగా పెరిగినట్లయితే, ROP జరగదు. దీనికి విరుద్ధంగా, ఒకవేళ నాళాలు పెరగడం అసాధారణంగా ఉన్నట్లయితే, ROP శిశువుల్లో సంభవిస్తుంది.



## ఆర్.ఓ.పి ముదిరిన దశ

భారతదేశంలో సంభవ దశ 38 నుంచి 51.9% వరకు పుట్టిన వారు 900 గ్రాముల బరువు కంటే తక్కువ వున్న నవజాత శిశువుల విషయములో మరియు గర్భస్త శిశువు వయసు 25 వారాల కంటే తక్కువ వున్న వారు ROP 80 నుండి 100% వరకు సంభవిస్తుంది వ్యూహాత్మక స్క్రీనింగ్ లేకపోవడము వలన నివారించగలిగినా కూడా చాలా మంది చిన్న పిల్లలు కోలుకోలేని విధంగా చూపు లేని వాళ్ళవుతున్నారు.

## స్క్రీనింగ్ ఎవరికి చేయాలి

పుట్టిన బరువు < 2000gms లేదా గర్భస్థశిశువు వయస్సు 36 వారాల కంటే తక్కువలేదా సమానమైనది లేదా పెరినాటల్ పీరియడ్‌లో తీవ్రమైన అస్వస్థతతో ఉన్న బిడ్డ (RDS) సెప్సిస్, రక్తమార్పిడి, NM అప్నోయిక్ ఘటనలు మొదలైనవి) రెటీనా పరీక్ష చేయాల్సి ఉంటుంది. తక్కువ బరువు ఉన్న శిశువుల్లో (1200gm)లేదా చాలా తక్కువ గర్భస్థశిశువు వయస్సు (28 వారాలు) ఉన్న బిడ్డలకు ముందుగా (2-3 వారాలకు) చేయాలి. 30 రోజుల వ్యూహాన్ని అనుసరించండి (అంటే రెటినల్ పరీక్ష శిశువు పుట్టిన 30 రోజుల లోపు పూర్తి చేయాలి).

USAID
FROM THE AMERICAN PEOPLE

## ఎప్పుడు చేయాలి


30 రోజుల వ్యూహాన్ని అనుసరించండి అంటే రెటినల్ పరీక్ష శిశువు పుట్టిన 30 రోజుల లోపు చెయ్యాలి. చాలా తక్కువ బరువు ఉన్న శిశువల్లో (<1200gm) లేదా 28 వారాలు నిండకనే పుట్టిన శిశువులకు చేయాలి.

## ఎలా చేస్తారు


వివరాలకు మీ చిన్న పిల్లల వైద్యుడిని మరియు రెటీనా స్పెషలిస్ట్ ని సంప్రదించండి.

## చికిత్స ప్రక్రియ ఏమిటి?

లేజర్ల రూపంలో చికిత్స యాంటీ VEGF ఇంజెక్షన్‌లు లేదా శస్త్రచికిత్స ద్వారా వ్యాధి అవాంఛనీయమైన ఫలితాలను తగ్గించవచ్చు. ROP యొక్క మొదటి దశలో ఎలాంటి జోక్యం అవసరం లేదు. మరోవైపు వ్యాధి యొక్క తీవ్రమైన రూపాలలో స్టేజ్ 3కు పరిమితం అయినంత కాలం వైద్య చికిత్స అవసరం అవుతుంది. వ్యాధి 4 లేదా 5 దశకు చేరుకున్న తరువాత శస్త్రచికిత్స జోక్యం అవసరం అవుతుంది.



నాల్గవ దశ



లేసర్ తదుపరి

## అనుసరణ వైద్య పరీక్షలు

ఒకసారి చికిత్స చేసిన తరువాత జీవితకాల వార్షిక చెకప్ తప్పనిసరి. నెలలు నిండకుండా పుట్టిన పిల్లలు 5 సంవత్సరాలు వయస్సు వరకు ఫాలోప్ కొరకు రావలసి ఉంటుంది.

USAID
FROM THE AMERICAN PEOPLE

## శీక్వలే (పరిణామాలు)

- రిఫ్రాక్టివ్ లోపం (అత్యంత సాధారణం)
  స్క్వింట్ కన్ను – మెల్లకన్ను
- రెటీనల్ డిటాచ్ మెంట్
- గ్లాకోమా
- ఆంబ్లయోపియా

### మీరు ఏమి చేయాలి

నెలలు నిండకనే పుట్టిన బిడ్డలను సకాలంలో రెటీనా స్పెషలిస్టుకు రెఫర్ చేయడం అత్యంత ముఖ్యము. 30 రోజుల వ్యూహాన్ని అనుసరించండి. అందువలన బిడ్డయొక్క చూపు బాగుచేయబడుతుంది. కాబట్టి సకాలంలో కంటివైద్యనిపుణిడికి చూపించడము అత్యంత అవసరము.

---

ARAVIND EYE HOSPITALS
& POSTGRADUATE INSTITUTE OF OPHTHALMOLOGY

సమాచారం కొరకు సంప్రదించండి
రెటీనా డిపార్ట్మెంట్,
శ్రీ వేంకటేశ్వర అరవింద్ ఐ హాస్పిటల్,
అలిపిరి నుంచి జూపార్క్ రోడ్డు,
ఎన్ సి సి క్యాంపస్ పక్కన,
తిరుపతి – 517 505,
చిత్తూరు జిల్లా,
ఆంధ్ర ప్రదేశ్.
(0877) 2502100
tpt.patientcare@aravind.org
Website : www.aravind.org.

USAID
FROM THE AMERICAN PEOPLE